జిల్లాలో సమృద్ధిగా పెట్రోల్, డీజిల్, ఎల్పీజీతో పాటు నిత్యావసర వస్తువుల నిల్వలు

ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దు : జిల్లా కలెక్టర్ హిమాన్ష్ శుక్ల

నెల్లూరు జిల్లా ప్రతినిధి నవంబర్ 2 (సాక్ష్యం):



జిల్లాలో పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ సిలిండర్లతో పాటు ప్రజా పంపిణీ వ్యవస్థ (PDS) ద్వారా సరఫరా చేసే బియ్యం, చక్కెర తదితర నిత్యావసర వస్తువుల నిల్వలు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వదంతులను నమ్మి ముందస్తుగా అధిక మొత్తంలో కొనుగోళ్లు చేయవద్దని ఆయన సూచించారు. నవంబర్ 2, 2026 నాటికి జిల్లాలోని 267 పెట్రోల్ బంకుల్లో 1,710 కిలోలీటర్ల పెట్రోల్, 2,832 కిలోలీటర్ల డీజిల్ నిల్వలు అందుబాటులో ఉన్నాయని, 57 ఎల్పీజీ అవుట్‌లెట్లలో 21,385 సిలిండర్లు నిల్వ ఉన్నాయని తెలిపారు. అదేవిధంగా 1,470 చౌకధరల దుకాణాల పరిధిలో 10,832.215 మెట్రిక్ టన్నుల బియ్యం, 374.727 మెట్రిక్ టన్నుల చక్కెర నిల్వలు అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. జిల్లావ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లోబ నిత్యావసర వస్తువులు, ఇంధన సరఫరా నిరంతరాయంగా కొనసాగుతోందని, ఎక్కడా కొరత ఏర్పడకుండా సంబంధిత శాఖల అధికారులు అవసరమైన చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ఎవరైనా కృత్రిమ కొరత సృష్టించినా, నిత్యావసర వస్తువులను అధిక ధరలకు విక్రయించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ప్రజలు సంయమనం పాటిస్తూ సాధారణ అవసరాలకు అనుగుణంగా కొనుగోళ్లు చేయాలని, వదంతులను నమ్మవద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

మురసు తుపానును ఎదుర్కొనేందుకు విద్యుత్ శాఖ పకడ్బందీ ఏర్పాట్లు

- 2,000 మంది సిబ్బందితో విద్యుత్ పునరుద్ధరణ బృందాలు సిద్ధం

- 7,000 విద్యుత్ స్తంభాలు, 125 డిగ్గింగ్ యంత్రాలు, 115 డీజీ సెట్లు అందుబాటులో

- తీర ప్రాంతాలపై ప్రత్యేక నిఘా.. ప్రతి డివిజన్‌లో కంట్రోల్ రూమ్‌లు

- కమ్యూనికేషన్ వ్యవస్థ, సెల్ టవర్లకు నిరంతర విద్యుత్‌పై ప్రత్యేక దృష్టి

- తమిళనాడు ప్రభుత్వం 500 మంది సిబ్బందిని పంపడం అభినందనీయం: డైరెక్టర్ పి. అయూబ్ ఖాన్

నెల్లూరు జిల్లా ప్రతినిధి, నవంబర్ 2 (సాక్ష్యం):

మురసు తుపాను హెచ్చరికల నేపథ్యంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా, తుపాను అనంతరం యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణ చర్యలు చేపట్టేందుకు అన్ని ముందస్తు ఏర్పాట్లు చేసినట్లు ఏపీ ఎస్పీడీసీఎల్ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్) పి. అయూబ్





ఖాన్ తెలిపారు. సంస్థ సీఎండీ శివశంకర్ లోతేటి, ఐఏఎస్ ఆదేశాల మేరకు కావలి డివిజన్ కార్యాలయంలో విద్యుత్ శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన ఏర్పాట్లను పరిశీలించారు.

ఈ సందర్భంగా అయూబ్ ఖాన్ మాట్లాడుతూ.. విద్యుత్ పునరుద్ధరణ కోసం సుమారు 2,000 మంది సిబ్బందిని సిద్ధంగా ఉంచామని తెలిపారు. అవసరమైన చోట వెంటనే మరమ్మతులు చేపట్టేందుకు 7,000 విద్యుత్ స్తంభాలు, 125 డిగ్గింగ్ యంత్రాలు, 115 డీజీ సెట్లు సిద్ధం చేశామని వెల్లడించారు. వీటితో పాటు పవర్‌సా యంత్రాలు, జేసీబీలు, కండక్టర్లు, జనరేటర్లు తదితర సామగ్రిని అందుబాటులో ఉంచినట్లు వివరించారు. ప్రతి సెక్షన్ పరిధిలో సిబ్బందిని నియమించడంతో పాటు, చిత్తూరు, అనంతపురం, శ్రీ సత్యసాయి, కర్నూలు జిల్లాల నుంచి కూడా అధికారులు, సిబ్బందిని సహాయక చర్యల కోసం రప్పించినట్లు పేర్కొన్నారు.

తీర ప్రాంతాలపై ప్రత్యేక నిఘా

కావలి, అల్లూరు, ఊటుకూరు, ముత్తుకూరు, రామతీర్థం, కోట తదితర తీర ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. ఆయా ప్రాంతాల్లో విద్యుత్ శాఖ సిబ్బందిని అందుబాటులో ఉంచి, వినియోగ దారుల నుంచి వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామన్నారు. తుపాను ప్రభావంతో విద్యుత్ లైన్లు, స్తంభాలు దెబ్బతిన్నా వెంటనే పునరుద్ధరణ పనులు చేపట్టేలా ఏర్పాట్లు చేశామని వివరించారు.

తాగునీరు, ఆసుపత్రులకు తొలి ప్రాధాన్యత

విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడితే తాగునీటి సరఫరా కేంద్రాలు, ఆసుపత్రులు, వీధి దీపాలు, గృహ విద్యుత్ అవసరాలకు మొదటి ప్రాధాన్యత ఇస్తామని అయూబ్ ఖాన్ తెలిపారు. కమ్యూనికేషన్ వ్యవస్థ సక్రమంగా పనిచేసేందుకు సెల్ టవర్ల వద్ద జనరేటర్ల లభ్యతపై సంబంధిత యాజమాన్యాలతో సమన్వయం చేస్తున్నామన్నారు. ప్రతి డివిజన్‌లో ప్రత్యేక కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసి పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు వెల్లడించారు.

తమిళనాడు ప్రభుత్వ సహకారం అభినందనీయం

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజ్ఞప్తి మేరకు తమిళనాడు ప్రభుత్వం 500 మంది సిబ్బందిని సహాయక చర్యల కోసం పంపడం అభినందనీయమని అయూబ్ ఖాన్ పేర్కొన్నారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో రాష్ట్రాల మధ్య పరస్పర సహకారం, సమన్వయం ఎంతో ముఖ్యమన్నారు.

సంస్థ సీఎండీ ప్రతి గంటకూ టెలికాన్ఫరెన్స్ ద్వారా నెల్లూరు జిల్లా అధికారులతో పరిస్థితిని సమీక్షిస్తున్నారని తెలిపారు. విద్యుత్ శాఖ మంత్రి సూచనలు, సీఎండీ మార్గదర్శకాలకు అనుగుణంగా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి సాధ్యమైనంత త్వరగా సాధారణ పరిస్థితులు నెలకొల్పాలని సూచించారు. తుపాను సమయంలో ప్రజలు కూడా విద్యుత్ శాఖకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

సమీక్ష సమావేశంలో చీఫ్ జనరల్ మేనేజర్లు జె. రమణాదేవి, కె. సంపత్ కుమార్, కావలి డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు విజయ్ కుమార్ రెడ్డి, గోపి, ఎస్ఈ రమేష్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు, అసిస్టెంట్ ఇంజినీర్లు, ఇతర విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు. అనంతరం రమణాదేవి, సంపత్ కుమార్‌లు కావలిలోని ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతుల కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు.

అవినీతికి మరో రూపం సోమిరెడ్డి - కాకాణి"

నెల్లూరు జిల్లా ప్రతినిధి నవంబర్ 2 (సాక్ష్యం):

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, పొదలకూరు మండలం, దేగపూడిలో వైఎస్సార్‌సీపీ జడ్పిటిసి, ఎంపీటీసీ, అభ్యర్థులకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించిన మాజీ మంత్రి వర్యులు ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు "డా" కాకాణి గోవర్ధన్ రెడ్డి.

జడ్పీటీసీ అభ్యర్థి బచ్చుల పల్లి సురేష్ కుమార్ రెడ్డి , ఇనుకుర్తి సెగ్మెంట్ ఎంపీటీసీ అభ్యర్థి మంజులకి,ఐదో తారీకు జరగబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరిన కాకాణి.



ఎంపీటీసీ, జడ్పిటిసి, అభ్యర్థులతో కలిసి కరపత్రాలు అందజేసిన కాకాణి.

మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి గారు మాట్లాడుతూ

ఎన్నికల్లో బెదిరింపులు, అన్యాయాలపై కాకాణి ధ్వజం. గత రెండున్నర ఏళ్ల చంద్రబాబు పరిపాలనలో ప్రజాస్వామ్యానికి తూట్లు పడ్డాయని, నెల్లూరు జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలోనూ రకరకాల బెదిరింపులు, బ్లాక్‌మెయిలింగ్‌లు, అన్యాయాలు, అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపించారు. అభ్యర్థులకు తెలియకుండానే నామినేషన్లు విత్‌డ్రా చేసి, అక్కడక్కడ ఏకగ్రీవాలు చేసుకున్నారని విమర్శించారు. సర్వేపల్లి నియోజకవర్గంలో ఏకగ్రీవాలు జరగకుండా, మొత్తం 79 ఎంపీటీసీలు, 5 జెడ్పీటీసీల అభ్యర్థులు పోటీలో నిలబడి పోరాడుతున్నారని తెలిపారు. ఈరోజు ధైర్యంగా మేము గ్రామాలలోకి వచ్చి మేము చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి చెబుతున్నామని, కూటమి నాయకులు తాము చేసిన అభివృద్ధి గురించి చెప్పుకోలేకపోతున్నారని, ధైర్యంగా ప్రజల్లోకి వచ్చి ఓటు అడిగే పరిస్థితి లేదని విమర్శించారు. జగన్‌మోహన్ రెడ్డి గతంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చారని, కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో కూడా సంక్షేమ పథకాలను అందించారని తెలిపారు

అమ్మ ఒడి పథకం ద్వారా ప్రతి కుటుంబంలో చదువుకునే బిడ్డ కోసం రూ. 15,000 చొప్పున ఆర్థిక సహాయం అందించారని,రజకులు, నాయీబ్రాహ్మణులు, టైలర్లు, ఆటో డ్రైవర్లకు రూ. 10,000 చొప్పున సహాయం అందించడంతో పాటు, ఎన్నికల ముందు ఇచ్చిన అన్ని హామీలను అమలు చేశారని పేర్కొన్నారు. పెన్షన్‌ను క్రమంగా పెంచుకుంటూ పోయి, చివరికి రూ. 3,000 అందజేసి ప్రతి ఆరు నెలలకొకసారి కొత్త పెన్షన్లు మంజూరు చేయించామని తెలిపారు. ప్రస్తుతం చంద్రబాబు అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు అవుతున్నా, జగనన్న మంజూరు చేసిన పెన్షన్లను ఇవ్వడం తప్ప ఒక్క కొత్త పెన్షన్ అయినా మంజూరు చేశారా అని ప్రశ్నించారు.

జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రాష్ట్రంలో పరిపాలన ఎంతో పారదర్శకంగా సాగిందని, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా అనేక సేవలు నేరుగా వారి ఇంటికే అందాయని కాకాణి కొనియాడారు. గత ప్రభుత్వ హయాంలో రేషన్ సరుకులు, పెన్షన్లు నేరుగా ఇంటి వద్దకే వచ్చాయని, రైతు భరోసా కేంద్రాల (=దీఖ) ద్వారా ఎరువులు, విత్తనాలు, కూడా రైతుల ఇంటి ముంగిటికే చేరాయని ఆయన గుర్తుచేశారు.

చంద్రబాబు తన హయాంలో ప్రజలకు ఎలాంటి మేలు చేయలేదని, ప్రజల గురించి ఆలోచించకపోవడం వల్లే ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మండిపడ్డారు.

గ్రామాల్లో అడుగుపెట్టిన వెంటనే సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వైయస్సార్ హెల్త్ క్లినిక్ కనిపించడం జగనన్న బ్రాండ్ పరిపాలనకు నిదర్శనమని పేర్కొన్నారు. చంద్రబాబు 40సార్లు ముఖ్య మంత్రి అయినా కూడా , జగన్ మోహన్ రెడ్డి గారి లాగా ప్రజల కోసం ఆలోచించలేదని విమర్శించారు.

రాష్ట్రంలో ప్రస్తుతం రేషన్ సరుకులు, పెన్షన్లు, యూరియా వంటివి డోర్ డెలివరీ కావడం లేదు కానీ,మద్యం మాత్రం డోర్ డెలివరీ అవుతున్నాయని కాకాణి విమర్శించారు.

రాష్ట్రంలో ఉచిత బస్సు పథకాన్ని పెట్టి, తగినన్ని బస్సులు లేక, ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, 100 బస్సులు వస్తున్నాయని ప్రచారం చేస్తున్నారే తప్ప, రెండేళ్ల కాలంలో కొత్త బస్సులు వేసిన దాఖలాలు లేవని, పాత బస్సులకే రంగులు మారుస్తూ కాలం వెళ్లదీస్తున్నారని దుయ్యబట్టారు.

గతంలో ఎన్నికలకు ముందు టీడీపీ నాయకులు ఇంటింటికీ వచ్చి ఒక హామీల కాగితం (బాండ్) ఇచ్చి వెళ్లారని, దానిపై చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఇద్దరూ సంతకాలు పెట్టి ప్రతి కుటుంబానికి పథకాలు అందిస్తామని ప్రమాణం చేశారని గుర్తుచేశారు.

ఇంటింటికీ వెళ్లి సంతకాలు తీసుకున్న సమయంలో "మీకు ఎంతమంది పిల్లలు? పొలం ఎంత ఉంది?" అని వివరాలు రాసుకుని, చివరకు కుటుంబ సభ్యులందరికీ కలిపి కొన్నిచోట్ల సంవత్సరానికి రూ. 2,40,000 /-ఇస్తామని బాండ్లు ఇచ్చారని తెలిపారు.

అధికారంలోకి వచ్చాక ఒక్క హామీ కూడా అమలుచేయకుండా సూపర్ సిక్స్ హామీలన్నీ ఇచ్చేసామని,సూపర్ సిక్స్ సూపర్ సక్సెస్ అయిందని కర్నూలులో చంద్రబాబు మీటింగ్ పెట్టడం సిగ్గుచేటని దుయ్యబట్టారు.

కుక్క పిల్ల, అగ్గిపుల్ల, సబ్బు, బిళ్ల కవితకు కాదు అనర్హం అనే విధంగా, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి,ఇసుక, మట్టి, గ్రావెల్, లేఅవుట్ల వద్ద డబ్బులు వసూళ్లు ఏది అనర్హం కాదన్నట్లు అందిన కాడికి గుంజుకుంటున్నాడని మండిపడ్డారు.

సోమిరెడ్డికి 2029 లో చంద్రబాబు టికెట్ ఇవ్వడు కాబట్టి, తాను ఇక పోటీ చేయడని గ్రహించి సర్వేపల్లి లో సమస్తం దోచుకుంటున్నాడని, అందుకనే ప్రజల కష్టాలు పట్టించుకోవడంలేదని విమర్శించారు. ఈరోజు మీరందరూ ఆలోచన చేయండి, ఏ ప్రభుత్వం పని చేసింది? ఆ రోజు నేను వచ్చినప్పుడు ఏం పని చేశాను? ఈరోజు ఈ గ్రామాలు బాగుపడ్డాయంటే తాను జిల్లా పరిషత్ చైర్మన్ గా, శాసనసభ్యుడిగా, మంత్రిగా ఉన్నాను కాబట్టి ఈ గ్రామాలకు సంబంధించిన సిమెంట్ రోడ్లు, సైడ్ కాలవలు పూర్తి చేశామని చెప్పారు.

ఇల్లు లేని వారికి, ఇళ్ల స్థలాలు ఇచ్చి, ఇల్లు నిర్మించామని, గ్రామాలకు సంబంధించిన విద్యుత్ సౌకర్యం కల్పించామని , తాగునీటి వసతి, సాగునీటి వసతి కల్పించామని , ఏదైనా ఆయకట్టు లేని భూములను ఆయకట్టులో చేర్పించి, రైతులకు పట్టాలు ఇప్పించామని స్పష్టం చేశారు. సోమిరెడ్డి అందినకాడికి దోచుకుంటూ అవినీతికి మరో రూపంగా సర్వేపల్లి ప్రజలు భావిస్తున్నారని కాకాణి దుయ్య బట్టారు. ప్రజలందరూ ఆలోచన చేసి, నీకోసం కష్టపడే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

Altum Credo ALTUM CREDO HOME FINANCE PVT. LTD.
CIN: U65999PN2016PTC166384
Regd. Office: 8-18-224, V T Agraharam Gandhinagar, Revenue Ward No 33, Vizianagaram, Andhra Pradesh - 535004

BRANCH RELOCATION - ANDHRA PRADESH - VIZIANAGARAM

This is to inform the general public and our valued customers that the **Vizianagaram** branch of Altum Credo Home Finance Pvt. Ltd. is being relocated.
For details regarding the new address and further assistance, please visit our website at **www.altumcredo.com** or contact us at **020-27293709 / 020-27293710/ 7378555666**

టీడీపీకి పెరుగుతున్న ఆదరణ చూసి కాకాణి అసహనం: సోమిరెడ్డి

దేవుడి భూముల ఆక్రమణ ఆరోపణలను ఖండించిన ఎమ్మెల్యే

16 ఎకరాల భూములను బడులు, గుడులు, ఆస్పత్రి, పేదల కాలనీలకు ఇచ్చాం

పొదలకూరు, మనుబోలు మండలాల్లో ఎన్నికల ప్రచారం

- పలువురు టీడీపీలో చేరిక

నెల్లూరు జిల్లా ప్రతినిధి, నవంబర్ 2 (సాక్ష్యం): తెలుగుదేశం పార్టీకి రోజురోజుకూ ప్రజాదరణ పెరుగుతుండటాన్ని తట్టుకోలేక మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి తనపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి విమర్శించారు. పొదలకూరు మండలం విరువూరు, మనుబోలు మండలం చెర్లోపల్లి, లక్ష్మీనరసాపురం ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఆయన కాకాణి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు.తమ కుటుంబం దేవుడి భూములను ఆక్రమించిందన్న ఆరోపణల్లో వాస్తవం లేదని, ఒక్క సెంటు భూమిని ఆక్రమించినా తమ కుటుంబం సర్వనాశనమైపోతుందని అన్నారు. రెండు హైస్కూళ్లు, రెండు కాలనీలు, ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, దేవస్థానానికి కలిపి మొత్తం 16 ఎకరాల విలువైన భూములను ప్రజా అవసరాల కోసం ఇచ్చామని తెలిపారు. ప్రస్తుతం వాటి విలువ రూ.80 కోట్లకు పైగా



ఉంటుందని పేర్కొన్నారు. నాలుగు దేవస్థానాల్లో ఉభయాలు నిర్వహించే తమ కుటుంబంపై ఇలాంటి ఆరోపణలు చేయడం దుర్మార్గమన్నారు.

అధికారంలో ఉన్నా, లేకున్నా ప్రజల కోసమే పనిచేస్తానని సోమిరెడ్డి స్పష్టం చేశారు. అక్రమ మైనింగ్, భూదోపిడీలు, కల్తీ మద్యం, నకిలీ పత్రాలు, కోర్టులో దొంగతనాలు, అక్రమ టోల్‌గేట్లకు సంబంధించిన ఆరోపణలపై కాకాణి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. విదేశాల్లో తమ కుటుంబానికి రూ.1,000 కోట్ల ఆస్తులున్నాయంటూ గతంలో నకిలీ పత్రాలు సృష్టించారని, ఆ కేసులో పలువురు జైలుకు వెళ్లగా కాకాణి బెయిల్ పొందారని ఆరోపించారు. ప్రజా ఉద్యమం చేస్తున్న తనపైకి హిజ్రాలను పంపించిన రాజకీయ నాయకుడిగా కాకాణి నిలిచిపోతారని విమర్శించారు.

పొదలకూరు అభివృద్ధికి ఎన్నో పనులు చేశాం: పొదలకూరు ప్రాంతానికి కండలేరు ఎడమ కాలువ ద్వారా నీరు అందించేందుకు లిఫ్ట్ ఏర్పాటు చేయించానని, సోమశిల దక్షిణ కాలువ ద్వారా సాగునీరు తీసుకొచ్చానని సోమిరెడ్డి తెలిపారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్, ఐటీఐ, నిమ్మ మార్కెట్, అన్న క్యాంటీన్, మెగా మినరల్ వాటర్ ప్లాంట్, 150 చెక్‌డ్యాంల నిర్మాణంతో పాటు డయాలసిస్ సెంటర్, సెంట్రల్ లైటింగ్, సోలార్ లైట్ల ఏర్పాటుకు కృషి చేసినట్లు వివరించారు. రెండు మండలాల రైతులకు ఉపయోగపడే దేగపూడి--బండేపల్లి కెనాల్ పనులను, పొదలకూరు మండలంలోని సోమశిల దక్షిణ కాలువ పనులను ప్రస్తుత పాలకులు అడ్డుకున్నారని ఆరోపించారు.

టీడీపీలో పలువురి చేరిక: మనుబోలు మండలం చెర్లోపల్లికి చెందిన వంగలపూడి రాకేష్‌కుమార్‌రెడ్డి కుటుంబ సభ్యులతో పాటు కుడితిపల్లికి చెందిన గుండుబోయిన జయరామయ్య, ఉడతా హరిబాబు, సాయికృష్ణ, నాగరాజు చార్మిడి, అశోక్, నల్లబాయి రామచంద్రయ్య, సత్యవేటి సుధాకర్, సురేష్ తదితరులు టీడీపీలో చేరారు. వారికి సోమిరెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా పార్టీలో చేరికలు పెరుగుతున్నాయని తెలిపారు. నవంబర్ 5న జరిగే ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థులకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు.

Altum Credo Home Finance — అల్టమ్ క్రెడో హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్: ఫ్లోర్ నెం 7, కల్పతరు ఇన్నినియా, ప్లాట్ నెం 22, సబ్ ప్లాట్ నెం 3, CTS నెం. 15/1, గ్రామం ఖమూర్ల, వాకేవాడి, శివాజీ నగర్, పూణే సిటీ, మహారాష్ట్ర 411005

స్థిరాస్తుల అమ్మకానికి వేలం నోటీసు

సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(6) & 9(1) నిబంధనతో చదవబడిన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 కింద స్థిరాస్తుల అమ్మకానికి వేలం నోటీసు. క్రింద వివరించిన స్థిరాస్తులు (లు) **అల్టమ్ క్రెడో హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్**కు ఇకపై ACHFL అని పిలుస్తారు, తనఖా పెట్టబడ్డాయి/ఛార్జ్ చేయబడ్డాయి. దీని స్వాధీనాన్ని ACHFL యొక్క అధీకృత అధికారి తీసుకున్నారు, క్రింద పేర్కొన్న విధంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) నుండి ACHFL కు చెల్లించాల్సిన భవిష్యత్తు వడ్డీ మరియు ఖర్చులతో సహా క్రింద పేర్కొన్న మొత్తాన్ని తిరిగి పొందేందుకు సెక్యూర్డ్ క్రెడిటర్ 05.12.2026 (శనివారం) **ఉదయం 11:30 నుండి సాయంత్రం 4:30** గంటల మధ్య "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా", "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "ఏదయితే ఉందో అది" ప్రాతిపదికన విక్రయించబడుతుందని ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) కు నోటీసు ఇవ్వబడింది.

రుణగ్రహీత(లు) / సహ-రుణగ్రహీత(లు) పేరు మరియు హామీదారు(లు) రుణ ఖాతా సంఖ్య.	స్వాధీన తేదీ	వసూలు చేయాల్సిన బకాయిలు (సెక్యూర్డ్ డెట్)	రిజర్వ్ ధర / డిపాజిట్ చేయాల్సి ఎర్నెస్ట్ మనీ	టెండర్(లు) తెరచు తేదీ(లు) & సమయం
1. మన్నెల శ్రీనివాస రావు (రుణగ్రహీత) 2. మన్నెల అప్పాల రాము (సహ-రుణగ్రహీత 1) లోన్ అకౌంట్ నం. S142202000087	04-08-2026	రూ. 40,99,510/- ఎన్‌పిఏ తేదీ: 04-అక్టోబర్ -2026	రూ. 45,39,600/- రిజర్వ్ ధర / అప్‌సెట్ ధర దిగువ వివరించిన స్థిరాస్తి ఈ ధర కంటే తక్కువకు విక్రయించబడదు. రూ. 4,53,960/-	05.12.2026 (శనివారం) ఉ॥ 11.30 గం॥ల నుండి సా॥ 04:30 గం॥లకు

<u>సెక్యూర్డ్ అసెట్ వివరణ:</u> విశాఖపట్నం జిల్లా, భీమునిపట్నం ఎస్.ఆర్.ఓ., భీమునిపట్నం మున్సిపాలిటీ పరిధిలోని యాటకుమ్మరిపాలెం, కళ్యాణ్ రాజా రాజేశ్వరి కాలనీలో VUDA ఆమోదిత లేఅవుట్ L.P. నంబర్ 24/2006లోని ప్లాట్ నంబర్ 11, ఎస్.నం. 78/1 పార్ట్ లో యామిని ఆర్కేడ్, మొత్తం 400 చదరపు గజాల స్థలంలో 40 చదరపు గజాల లేదా 33.44 చదరపు మీటర్ల విస్తీర్ణం కలిగిన విభజించని మరియు నిర్దిష్టపరచని వాటా; దీనితో పాటు మొదటి అంతస్తులో 1300 చదరపు అడుగుల విస్తీర్ణం (కామన్ ఏరియా మరియు బాల్కనీలతో కలిపి) కలిగిన ఫ్లాట్ నంబర్ 202; మరియు స్టిల్ట్ ఫ్లోర్‌లో 80 చదరపు అడుగుల కార్ పార్కింగ్ స్థలం. సరిహద్దులు: తూర్పు: 40 అడుగుల రోడ్డు, పడమర: అబ్దుల్ జబ్బార్ మరియు ఇతరులకు చెందిన మెట్ట భూమి, ఉత్తరాన ప్లాట్ నంబర్ 12, మరియు దక్షిణాన ప్లాట్ నంబర్ 10.

నిబంధనలు మరియు షరతులు - పైన పేర్కొన్న వేలానికి సంబంధించిన పూర్తి నిబంధనలు మరియు షరతులు https://altumcredo.co.in/pdf-viewer.php?file=TERMS%20AND%20CONDITIONS%20FOR%20AUCTION.pdf వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయి. వీటిని ఈ వేలం ప్రకటనలో భాగంగా పరిగణించాలి.

తేదీ: 03.11.2026 సం/- అధీకృత అధికారి
ప్రదేశం: ఆంధ్రప్రదేశ్ అల్టమ్ క్రెడో హోమ్ ఫైనాన్స్ ప్రై. లి. (ACHFL)

అగాధంలో ఉన్న రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపించింది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

- చేజర్ల వేంకటేశ్వర రెడ్డి.

నెల్లూరు జిల్లా ప్రతినిధి నవంబర్ 2 (సాక్ష్యం):

చంద్రబాబు పాలనలో రాష్ట్రం, ప్రశాంతి రెడ్డి గారి అధ్వర్యంలో ఎంపీ గారి సహకారం తోకోవూరు నియోజకవర్గం శరవేగంగా అభివృద్ధి చెందుతుంది.

కోవూరు నియోజకవర్గం లో దశాబ్దాల కాలం పాటు పెండింగ్ లో ఉన్న అనేక సమస్యలను శాసనసభ్యురాలు శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు పరిష్కరించారు.

30 సంవత్సరాల నుండి నిరుపయోగంగా ఉన్న కిషన్ సెజ్ లో పరిశ్రమలు తెచ్చారు.కోవూరు సుగర్ ఫ్యాక్టరీ కార్మికుల బకాయిలు ఇప్పించారు. కోవూరు నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే ఈనెల 5 వ తేదీన జరగనున్న జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీ తో గెలిపించండి. కోవూరు లోని తన కార్యాలయం ఏర్పాటు చేసిన పత్రికా విలేఖరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వేంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ గత వైసీపీ పాలనలో రాష్ట్రం అన్నివిధాలుగా నష్టపోయి అగాధం లోకి వెళ్ళిపోయింది.2024 లో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత, కేంద్ర ప్రభుత్వం సహకారంతో,ఉపముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గార్ల సహకారంతో ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు రాష్ట్రాన్ని అగాధం నుండి అభివృద్ధి వైపు నడిపించారు. ఈ 26 నెలల పాలనలో ఎనికల్లో ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడం తో పాటు,రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు



తెచ్చి రాష్ట్రాన్ని పారిశ్రామికం గా అభివృద్ధి చేయడం తో పాటు దాదాపుగా 6 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించారు. గత వైసీపీ పాలనలో స్థానిక సంస్థలకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను కూడా దారి మళ్లించి,స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసింది. నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత స్థానిక సంస్థల కు పెద్ద ఎత్తున నిధులు ఇచ్చింది.దాని వలన గ్రామాలలో మౌలిక వసతులు కల్పించడం జరిగింది. కోవూరు నియోజకవర్గం లో దశాబ్దాల కాలం పాటు పెండింగ్ లో ఉన్న అనేక సమస్యలను శాసనసభ్యురాలు శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు శాసనసభ్యురాలు గా ఎన్నికైన రెండు సంవత్సరాల లోనే పరిష్కరించారు. 30 సంవత్సరాల నుండి నిరుపయోగంగా ఉన్న కిషన్ సెజ్ లో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర రెడ్డి గారి సహకారంతో పరిశ్రమలు తెచ్చారు. కోవూరు సుగర్ ఫ్యాక్టరీ కార్మికులకు 13 సంవత్సరాల నుండి జీతాలు చెల్లించవలసి ఉన్నప్పటికీ ఆ సమస్యను ఎవరూ పరిస్కరించలేక పోయారు.ప్రశాంతి రెడ్డి గారు పట్టు పట్టి ముఖ్యమంత్రి నీ ఒప్పించి కార్మికుల జీతాలు బకాయిలుఇప్పించారు.

అదేవిధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నుండి పెద్ద ఎత్తున నిధులు తేవడంతో పాటి విపిఆర్ ఫౌండేషన్ ద్వారా సొంత నిధులతో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు.

కోవూరు నియోజకవర్గం అభివృద్ధి కొరకు కోవూరు శాసనసభ్యురాలు శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు చేస్తున్న కృషిని గుర్తించి ఈనెల 5 వ తేదీన జరగనున్న జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో కూటమి తరుపున పోటీ చేస్తున్న అభ్యర్థులను భారీ మెజారిటీ తో గెలిపించాలని కోవూరు నియోజకవర్గ ఓటర్లకు విజ్ఞప్తి చేస్తున్నాం.

KBNBFC KrazyBee Services Limited
క్రేజీబీ సర్వీసెస్ లిమిటెడ్
(గతంలో క్రేజీబీ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ అని పిలువబడేది)
రిజిస్టర్డ్ ఆఫీస్: 3వ అంతస్తు, నం. 128/9, మారుతి సఫైర్, 35, హెచ్ఏఎల్ ఓల్డ్ ఎయిర్‌పోర్ట్ రోడ్, మురుగేష్‌పాళ్య, బెంగళూరు; కర్ణాటక 560017

డిమాండ్ నోటీసు

క్రేజీబీ సర్వీసెస్ లిమిటెడ్ (గతంలో క్రేజీబీ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ అని పిలువబడేది) - దీని నమోదిత కార్యాలయం 3వ అంతస్తు, నం. 128/9, మారుతి సఫైర్, 35, HAL ఓల్డ్ ఎయిర్‌పోర్ట్ రోడ్, మురుగేశ్‌పాళ్య, బెంగళూరు, కర్ణాటక 560017 వద్ద ఉంది మరియు భారతదేశంలోని వివిధ ప్రాంతాలలో శాఖలను కలిగి ఉంది - ఇది కంపెనీల చట్టం, 2013 ప్రకారం నమోదు చేయబడిన సంస్థ. ఇది 'సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002' (ఇకపై 'చట్టం' అని పిలువబడుతుంది) లోని సెక్షన్ 2(1)(m)(iv) పరిధిలోకి వచ్చే ఆర్థిక సంస్థ. ఈ సంస్థ వినియోగదారులకు రుణాలు ఇచ్చే వ్యాపారాన్ని నిర్వహిస్తోంది. కింద పేర్కొన్న పట్టికలోని 2వ కాలమ్‌లో ఉన్న రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు క్రేజీబీ సర్వీసెస్ లిమిటెడ్ (గతంలో క్రేజీబీ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ అని పిలువబడేది) నుండి రుణం పొందారు. SARFAESI చట్టం ప్రకారం 'సెక్యూర్డ్ క్రెడిటర్' హోదాలో ఉన్న క్రేజీబీ సర్వీసెస్ లిమిటెడ్ సదరు చట్టంలోని సెక్షన్ 13(2) మరియు 'సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002'లోని రూల్ 2 ద్వారా లభించిన అధికారాలను ఉపయోగించి, రుణగ్రహీతలకు/సహ-రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులను జారీ చేసింది. ఈ నోటీసుల ద్వారా, అందులో పేర్కొన్న మొత్తాన్ని, దానిపై అయ్యే అదనపు వడ్డీతో సహా, నోటీసు జారీ చేసిన తేదీ నుండి 60 రోజులలోపు తిరిగి చెల్లించాలని కోరడం జరిగింది. అయితే, వివిధ కారణాల వల్ల కొందరు రుణగ్రహీతలకు ఈ నోటీసులను అందజేయడం సాధ్యపడలేదు. కావున, కింద పేర్కొన్న రుణగ్రహీతలందరికీ సమాచారం అందించే ఉద్దేశంతో, ఈ బహిరంగ ప్రకటన ద్వారా వారికి తెలియజేయడమైనది.

క్ర. సం.	రుణగ్రహీత/సహ-రుణగ్రహీత పేరు / LAN	ఇంట్రెస్ట్ క్రియేట్ చేయబడిన సెక్యూర్డ్ అసెట్ వివరణ	డిమాండ్ నోటీసు తేదీ, ఎన్‌పిఏ తేదీ మరియు బకాయి అమౌంట్
1 2	**జల్లి మోహనరావు తండ్రి జల్లి కోటేశ్వరరావు** **శ్రీమతి జల్లి పద్మ భర్త జల్లి మోహన రావు** **పైన 1 & 2 నివాసం :** నెం.6-84, జొన్న తాలి అగ్రహారం, మార్టూరు మండలం బాపట్ల జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 5233301. **ఇక్కడ కూడా:** SOP నెం. 1, జొన్న తాలి గ్రామం, మార్టూరు మండలం, బాపట్ల జిల్లా బాపట్ల - 523301. **ఇక్కడ కూడా:** డోర్ నెం. 4-42 దగ్గర, అసెస్‌మెంట్ నం. 684, జొన్న తాలి గ్రామకంఠం జోనహల్లి గ్రామపంచాయత్ మార్టూరు, బాపట్ల - 523301. **లోన్ A/c. No.: BL260225LZLPD, లోన్ అమౌంట్: Rs. 23,01,562/-**	బాపట్ల జిల్లా, హోక బాపట్ల రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, మార్టూర్ ఉప జిల్లా, జొన్నదాళి గ్రామపంచాయతీ, జొన్నతల్లి గ్రామకంఠం వద్ద సర్వే నంబర్ 126/3లో ఉన్న, 117 చదరపు గజాల విస్తీర్ణం కలిగిన ఆస్తి; పాత అసెస్‌మెంట్ నంబర్ 684 (హౌస్ టాక్స్ రికార్డుల ప్రకారం డోర్ నంబర్ 6-84) మరియు కొత్త అసెస్‌మెంట్ నంబర్ 234765000589. ఈ ఆస్తికి సరిహద్దులు: ఉత్తరాన గల్లీ బజార్ -48 అడుగులు, దక్షిణాన ఆవుల తిరుపతమ్మకు చెందిన స్థలం - 48 అడుగులు, తూర్పున బజార్ - 22 అడుగులు, మరియు పడమరన దాలి సింగరకొండ మరియు ఇతరులకు చెందిన ఇల్లు - 22 అడుగులు.	15-09-2026 రూ.2554339 15-09-2026 నాటికి ఎన్‌పిఏ తేదీ 04-09-2026

పైన పేర్కొన్న రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలకు ఈ నోటీసు ద్వారా తెలియజేయడమేమిటంటే, పైన పేర్కొన్న విధంగా వారిపై ఉన్న మొత్తం బకాయి, ఈ నోటీసు ప్రచురించబడిన తేదీ నుండి 60 రోజులలోపు చెల్లించవలసిందిగా కోరడమైనది. సంబంధిత రుణగ్రహీత/సహ-రుణగ్రహీత ఈ బకాయి మొత్తాన్ని మరియు దానిపై అయ్యే అదనపు వడ్డీని చెల్లించడంలో విఫలమైతే, క్రేజీబీ సర్వీసెస్ లిమిటెడ్ (గతంలో 'క్రేజీబీ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్'గా పిలువబడేది) చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం, పైన పేర్కొన్న తాకట్టు పెట్టిన ఆస్తులపై తన హక్కులను అమలు చేసేందుకు చర్యలు తీసుకోవలసి వస్తుంది. ఈ చట్టం మరియు దాని కింద రూపొందించబడిన నిబంధనల ప్రకారం, నోటీసును ఇతర పద్ధతుల్లో అందజేయడానికి కూడా చర్యలు తీసుకుంటున్నాము. SARFAESI చట్టంలోని సెక్షన్ 13(8)లో పేర్కొన్న విధంగా, బహిరంగ వేలం లేదా ప్రైవేట్ ఒప్పందం ద్వారా ఆస్తులను విక్రయించేందుకు నోటీసు ప్రచురించబడకముందు, క్రేజీబీ సర్వీసెస్ లిమిటెడ్ (గతంలో 'క్రేజీబీ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్')కు చెల్లించాల్సిన మొత్తం బకాయిని, అలాగే సంస్థకు అయిన ఖర్చులు మరియు ఇతర వ్యయాలను చెల్లించడం ద్వారా మీరు తాకట్టు పెట్టిన ఆస్తులను తిరిగి పొందవచ్చు అని మీకు తెలియజేయడమైనది.
SARFAESI చట్టంలోని సెక్షన్ 13(13) ప్రకారం, సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క రాతపూర్వక అనుమతి లేకుండా, సెక్యూర్డ్ ప్రాపర్టీలను విక్రయించడం, లీజుకు ఇవ్వడం లేదా మరే ఇతర పద్ధతిలోనైనా బదిలీ చేయడం లేదా వాటికి సంబంధించి ఎటువంటి లావాదేవీలు జరపడం మీకు నిషిద్ధమని గమనించగలరు.

తేదీ: 03.11.2026, ప్రదేశం: బాపట్ల సం/- అధీకృత అధికారి, క్రేజీబీ సర్వీసెస్ లిమిటెడ్